




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 19 జూలై 2025


# పెట్రోల్లో నీరు కలిపారు...!

## ఫసల్వాడిలో హెచ్ పి బంక్‌లో కల్తీ పెట్రోల్ కలకలం – వాహనదారుల ధర్నా



*సంగారెడ్డి మేజర్ న్యూస్:* ఫసల్వాది శివారులో ని ఎమ్మెన్నార్ రోడ్డులో ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ సరఫరా కావడంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వాహనాలు ఒక్కసారిగా ఆగిపోవడంతో బంక్ వద్దకు చేరిన బాధితులు బంక్ యజమానిపై తీవ్ర స్థాయిలో గొడవకు దిగారు. పెట్రోల్‌లో నీరు ఉండటాన్ని తాము గుర్తించామని, ఇది నేరపూరిత చర్య అని వారు మండిపడ్డారు. వాహనదారుల ఆరోపణలపై స్పందించిన బంక్ యజమాని వర్షం కారణంగా ఈ సమస్య వచ్చిందని సమాధానమిచ్చారు. అయితే పెట్రోల్ ట్యాంకుల నిర్మాణం వర్షానికి తడవని విధంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనల్లో స్పష్టంగా ఉండటాన్ని గుర్తు చేసిన బాధితులు, ఈ వివరణపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**తనిఖీలు లేవని విమర్శలు...** పెట్రోల్ బంక్ యజమానులు కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లీగల్ మెట్రోలజీ అధికారులు, సివిల్ సప్లై విభాగం తనిఖీలు చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.

*ధర్నాకు దిగిన బాధితులు...* ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వాహనదారులు బంక్ ఎదుట ధర్నాకు దిగారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంభావ్యంగా సంగారెడ్డి పట్టణంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించి, నియమాలు పాటించేలా అధికారులను హెచ్చరించారు.

**ప్రభుత్వ అధికారుల మౌనమే ఆవేదనకు దారి...**

వాహనదారులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత శాఖలైన లీగల్ మెట్రోలజీ, సివిల్ సప్లై అధికారులు స్పందించకపోవడం ప్రశ్నార్థకమైంది. ఇదంతా బద్రతా లోపమే కాక, వినియోగదారుల హక్కుల ఉల్లంఘనగా పరిగణించాల్సిన అవసరం ఉందని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.

# రెండు లక్షల డిమాండ్ చేసిన డిప్యూటీ తాసిల్దార్

## - అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు



మిగతా 8లో

# జర్నలిజంలో చరిత్రాత్మక మార్పులు

**: మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

- సామాన్య ప్రజలకు అర్థం అయ్యేలా వార్తలు రాయాలి : శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయి
- విషయాన్ని విపులీకరించి రాయాలి
- పరిశోధనాత్మక వార్తలు అవసరం




మిగతా 3లో

# యదేచ్ఛగా పరిశ్రమల

## రసాయన వ్యర్థ జలాలు విడుదల

- సులక్షణ సర్క్యూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వాకం
- పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని పిసిబి అధికారులు

మిగతా 4లో



# నిజాయితీగా విధులు నిర్వహించాలి

## : పోలీస్ కమీషనర్..అనురాధ

✦ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన సిపి ✦ పోలీస్ అధికారులు గ్రామాలను పట్టణాలను సందర్శించాలి ✦ ప్రజల సమస్యలు తెలుసుకోవాలి ✦ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలీ ✦ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి ✦ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి ✦ ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి ✦ ప్రజల మన్ననలూాందాలీ ✦ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి



మిగతా 5లో

# ఎండు గంజాయి పట్టివేత



మిగతా 4లో

# జర్నలిజంలో చరిత్రాత్మక మార్పులు

**: మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**సామాన్య ప్రజలకు అర్థం అయ్యేలా వార్తలు రాయాలి : శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**
**వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయి**
**విషయాన్ని విపులీకరించి రాయాలి**
**పరిశోధనాత్మక వార్తలు అవసరం**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం











అవుతుందన్నారు. పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏ ఐ అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు. ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు. జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మనన్నలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ బారినపడి చెడి పోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి సాక్షిగా దోపిడీ! – హస్తబల్‌లో అక్రమ దందా యథేచ్ఛగా నడుస్తున్న వ్యాపార ముఠా

సంగారెడ్డి మేజర్ న్యూస్ :ఆషాఢ మాసం వచ్చిందంటే సంగారెడ్డి హస్తబల్‌లోని ఎల్లమ్మ తల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. అమ్మవారికి మేకలు, కోళ్లు, ఒడి బియ్యం సమర్పించేందుకు భక్తులు తరలి వస్తుంటారు. కానీ ఈ భక్తిశ్రద్ధను తికమక పరుస్తూ, ఆలయ ప్రాంగణంలోనే ఓ అక్రమ వ్యాపార ముఠా రెచ్చిపోయి డబ్బు దోచుకుంటోంది.

**అన్నీ అమ్మవారి పేరుతోనే... కానీ ధరలు మాత్రం వీళ్ల దేనికైనా అధికం!**

కోడి కోయడానికి ₹50, మేక కోయడానికి ₹250, మేక మాంసం పూర్తిగా తయారు చేసి ఇవ్వాలంటే ఏకంగా ₹1000 వరకు వసూలు చేస్తున్నారు. ఇది ఓ సేవ కాదని, భక్తుల మనోభావాలను దోచుకునే లూటీ వ్యాపారమని పలువురు నిస్సహాయంగా గుసగుసలాడుతున్నారు.

**ప్రశ్నిస్తే దేనికైనా సిద్ధం. అధికారులది నిస్సంగతనమే!**

ఈ దందాను ప్రశ్నించిన కొంతమంది భక్తులపై దౌర్జన్యానికి పాల్పడినట్టు సమాచారం. స్థానికుల చెబుతున్న దాని ప్రకారం, ముఠా సభ్యులు భక్తులను బెదిరించి, పంపిస్తున్నారు. అసలు దీనంతా ఆలయ ప్రాంగణంలోనే జరుగుతోంది గానీ, సంబంధిత అధికారులు మాత్రం గుడిని చుట్టుముట్టిన ఈ అక్రమాలను చూస్తూ కూడా అటు తిరిగి వెళ్తున్నారు.



**భక్తుల డిమాండ్ – ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి!**

ఇటువంటి పరిస్థితుల్లో గుడికి వచ్చే భక్తులకు రక్షణగా ఉండేందుకు, వాస్తవిక రేట్లను ప్రభుత్వం నిర్ణయించాలనీ, ఈ వ్యాపార కార్యకలాపాలపై పట్టు కోసం టెండర్లు పిలవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. మతపరమైన ప్రాంతాల్లో ఇలాంటి దందాలకు ఇక కూడా చోటుండదని పాలకులు హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.


**ఏర్పాట్లు లేకపోతే భక్తుల నమ్మకానికి పూనకాలే!**

ఎల్లమ్మ తల్లి ఆలయం భక్తి కేంద్రమా? లేక ముఠా లూటీకి ముహూర్తమా? అనే ప్రశ్నలు ప్రజల మనసుల్లో తలెత్తుతున్నాయి. అధికారుల స్పందన ఏంటో చూడాలి!

# మైనర్ విద్యార్థులకు సభ్యత్వం ఇవ్వమని చెప్పినందుకే దాడులు చేయడం విద్యార్థి సంఘాల సంస్కృతియేనా

**- విద్యాసంస్థలపై దాడులు ఆపండి**
**- స్కూల్ గేట్లు రాజకీయాలకు కాదు**
**- ఏబీవీపీ కార్యకర్తలు రావు స్కూల్ పై దాడి**
**- ఫర్నిచర్, కంప్యూటర్లు ధ్వంసం**
**- ఉపాధ్యాయులకు గాయాలు**







సంగారెడ్డి: విద్యార్థుల కోసం విశ్వాసంతో పని చేస్తున్న రావు స్కూల్‌పై శుక్రవారం చోటు చేసుకున్న దాడి విద్యా రంగాన్ని ఊగదీసింది. బీజేపీ అనుబంధ విద్యార్థి సంఘం ఏబీవీపీ సభ్యులు వేణు. రాజు. ఆకాష్. మహేష్. 20 మంది కార్యకర్తలు స్కూల్‌లోకి చొరబడి ఫర్నిచర్, కంప్యూటర్లు ధ్వంసం చేసి బస్సును హానిచేసిన సంఘటన కలకలం రేపుతోంది. సిబ్బందిపై దాడి జరగగా, ఉపాధ్యాయులు స్వల్పంగా గాయపడ్డారు.

**మూలకారణం ఏమిటంటే?**

విద్యార్థుల సభ్యత్వాలు ఇవ్వాలంటూ అసభ్యంగా వ్యవహరించిన ఏబీవీపీ సభ్యుల డిమాండ్‌ను స్కూల్ యాజమాన్యం తిరస్కరించడంతో ఈ ఘటన జరిగిందని ప్రిన్సిపాల్ నిఖిల్ తెలిపారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తున్న స్కూల్లను భయభ్రాంతులకు గురిచేయడం దారుణం. మైనర్లకు సభ్యత్వాలు ఇవ్వలేమని చెప్పినందుకే ఈ దాడి జరిగిందంటే ఇది ఎంత దుర్మార్గమైనది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి:** ఈ దాడికి సంబంధించినవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరుతోంది. "ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. విద్యాసంస్థలపై భౌతిక దాడులు నేరంగా పరిగణించాలి," అని నితిన్ రావు, స్కూల్ చైర్మన్ స్పష్టం చేశారు.

**విద్యార్థుల భద్రతకు ముందు ప్రాధాన్యం!**


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రావు స్కూల్ సీఈవో నితిన్ రావు

– రాజకీయ పబ్బం కోసమై విద్యార్థులను ముందు పెట్టుకోడం ప్రమాదకరం – మైనర్ విద్యార్థులకు సభ్యత్వాలు ఇవ్వాలనడం – చట్ట విరుద్ధం ఇలాంటి భౌతిక దాడులు స్కూల్లో వద్ద చేయడం విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# సంగారెడ్డి పట్టణంలో భారీ వర్షం – రెండు గంటల పాటు అద్భుత వర్షబీటి

సంగారెడ్డి మేజర్ న్యూస్:సంగారెడ్డి పట్టణాన్ని శుక్రవారం భారీ వర్షం చుట్టుముట్టింది. మధ్యాహ్నం సమయంలో ప్రారంభమైన వర్షం రెండు గంటలకు పైగా ఎడతెరిపిలేక కురిసింది. ఫలితంగా పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి.

గత 15 రోజులుగా వర్షాలు లేక పొడి వాతావరణం కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వాన తాత్కాలిక ఉపశమనం కలిగించింది. వర్షం కురవడం చూసి పలువురు హర్షం వ్యక్తం చేశారు. అయితే, భారీ వర్షానికి రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ జాములు, పొడవైన వాహనాల గమనానికి ఆటంకాలు తలెత్తాయి.

**రైతన్నలకు ఊరట! – సాగు ఆశలకు చిగురు పూసిన వాన**

గత కొన్ని వారాలుగా ఆకాశాన్ని ఆశగా చూ స్తూ వర్షం కోసం ఎదురుచూస్తున్న సంగారెడ్డి రైతన్నలకు సోమవారం కురిసిన వాన కాస్త ఉపశమనం ఇచ్చింది. ఎండల దెబ్బకు బీటలైన పొలాలు ఇప్పుడు తడిగా మారడంతో రైతులు సాగు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

**రైతు కళ్లల్లో వెలిగిన ఆశ**

"ఇంకొద్దిగా వాన పడితే పంట వేశేయచ్చు" అని చెబుతూ, వానను తాకిన పొలాల్లోకి రైతులు మళ్లీ అడుగుపెడుతున్నారు. ఇప్పటివరకు విత్తనాలు వేశారు కానీ మొలకెత్తలేక దుక్కిన పలువురు రైతులకు, ఈ వాన నూతన నమ్మకాన్ని ఇచ్చింది. అయితే ఇది ప్రారంభమే... పూర్తిస్థాయిలో ఉపశమనం కావాలంటే ఇంకా వానలు పడాల్సిందే రెండు గంటల పాటు కురిసిన వర్షం మట్టిని తడిపింది కానీ, బోర్లు నిండేందుకు, గుంటలు లెక్కకు రావడానికి మాత్రం ఇంకా తడబాటు ఉంది. అయినా ఇది ఒక మంచి సంకేతం అంటున్నారు పంట యాజమాన్య అధికారులు.

**విత్తనాలు సిద్ధం – మట్టిలో తడి వచ్చింది** ఈ వర్షంతో ఎర్రటి మట్టికి తడి చేరింది. కందులు, జొన్నలు, వరి వంటి ఖరీఫ్ పంటలకు మొదటి అడుగు వేయడానికి ఇది సరైన సమయమని రైతులు భావిస్తున్నారు.

# యదేచ్ఛగా పరిశ్రమల రసాయన వ్యర్థ జలాలు విడుదల

- సులక్షణ సర్క్యూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వాకం
- పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని పిసిబి అధికారులు

జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పారిశ్రామిక వాడలోని సులక్షణ సర్కిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మైలాన్ ఆర్ అండ్ డి ల్యాబ్ పరిశ్రమలు యదేచ్ఛగా ప్రధాన కాలువలోకి, బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థ జలాలను విడుదల చేస్తూ రైతులకు, స్థానిక ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నయని స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసిన పిసిబి అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించలేరని స్థానిక ప్రజలు తెలిపారు. పిసిబి కార్యాలయానికి వెళ్లి వ్యర్థ రసాయనాల విడుదలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన స్థానిక పీసీబీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హమని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పిసిబి అధికారులను కలిసి పరిశ్రమలు విడుదల చేస్తున్న రసాయన వ్యర్థ జలాలతో తీవ్ర ఇబ్బందులు భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానిక ప్రజలు, రైతులు నష్టపోతున్నారని స్థానిక ప్రజలు పలుమార్లు విన్నవించారు ఆయన నిమ్మకు నీరెత్తినట్టు పిసిబి అధికారులు ప్రవర్తిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థ జలాలు విడుదల చేస్తున్న పరిశ్రమల పై తగువిధంగా కట్టిన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని, భూగర్భ జలాలు కలుషితమావకుండా చూడాల్సిన బాధ్యత పిసిబి అధికారులకు ఉందని స్థానికులు డిమాండ్ చేశారు. రసాయన వ్యర్థ జలాలు పారుతున్న ప్రదేశాలను పిసిబి అధికారులు పరిశీలించి పరిశ్రమల పై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.



## మర్కుక్‌లో అభివృద్ధి పనులపై కలెక్టర్ హైమావతి సమీక్ష

### - ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షించిన కలెక్టర్ హైమావతి



మర్కుక్ మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ హైమావతి మర్కుక్ మండల కేంద్రంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు, తహసిల్దార్ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ గృహాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. “600 చదరపు అడుగుల కింద నిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాల్లో నిధులు జమ అవుతాయి,” అని ఆమె తెలిపారు. జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, పరీక్షల కోసం ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువులు చదవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన ఆమె, మెనూ ప్రకారమే భోజనం అందించాలనీ, నాణ్యతపై రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, రోగుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమీకృత ప్రభుత్వ భవనంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల మార్పు అంశంపై ఆమె పైస్థాయి అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్, ఎంఈఓ వెంకటరాములు, ఆర్ఐ శ్రీధర్, పంచాయ తీ కార్యదర్శి శాంతి, భగీరథ ఏఈ భానుప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

### : ఏడుపాయల దుర్గమ్మ దర్శనానికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం బిజెపి రాష్ట్ర నాయకులు రామచంద్ర రావు కు ఘన స్వాగతం పలికిన కొల్చారం మండలం బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులుగా ఎన్నికైన తరువాత మొదటిసారిగా మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయానికి వస్తున్న రామచంద్ర రావు కి శాలువా కప్పి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు కొల్చారం బస్టాప్ ఆవరణలో రామచంద్రారావుని ఘనంగా సత్కరించుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కొల్చారం మండలం లో బిజెపి జెండా ఎగరవేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి రాష్ట్ర నాయకులు సామల యాదగిరి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీను కొల్చారం మండల అధ్యక్షులు పంతులు హరీష్ కొల్చారం బిజెపి నాయకులు చింత యాదగిరి రాజేందర్ గౌడ్ తమ్మలి సంతోష్ గుండు నాని వివిధ గ్రామాల భూత అధ్యక్షులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు చేపట్టండి

### నీటిపారుదల శాఖ ఇంజనీర్ ను కలసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాషా మైలారం గ్రామ పరిధిలో సుమారుగా ఆరు కుంటలు అక్రమనలకు, గురికావడంతో వీటిపై, ఆధారపడిన మత్స్యకారుల- కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆరు కుంటలలో వెలిసిన అక్రమ నిర్మాణాలను, వెంటనే తొలగించి మత్స్యకారుల, చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని ఐడ్రా కమిషనర్ రంగనాథ్ తో ,పాటు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అహ్మద్ హుస్సేన్ ను, పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఆయా కార్యాలయంలో వారితో సమావేశమై కుంటల కబ్జా అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పాషా మైలారం గ్రామ పరిధిలో అక్రమణులకు గురైన కుంటలు, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బని కుంట, వడ్లవానికుంట, అరటోని కుంట, కుంటల పరిధిలోని భూమి 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా అక్రమలకు గురైందని, రెండు శాఖల అధికారులకు తెలియజేశాం, అని ఆయన అన్నారు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చెరువులు - కుంటలలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు, అని ఆయన అన్నారు. చెరువులు ,కుంటలపై మత్స్యకారులు, ఆధారపడి మత్స్యకారుల కుటుంబాలు, చేపల వృత్తిని నమ్ముకొని కుటుంబాలను, పోషించుకుంటుంటే, బిల్డర్ల అవతారమెత్తి కుంటలను నాశనం పట్టిస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకొని కుంటలలో అక్రమనలను తొలగించి, మత్స్యకారులకు చేపల పెంపకానికి ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

## ఎండు గంజాయి పట్టివేత





మునిపల్లి మేజర్ న్యూస్ : జహీరాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపు వె ళ్తున్న యాక్టివా స్కూటీ నెంబర్. TS 07 KA 4745 గల టూవీల్లర్ పై ఒక వ్యక్తి ఎండు గంజాయిని రవాణా చేస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ. ఏం రాజేష్ నాయక్, సిబ్బందితో కంకోల్ టోల్ ప్లాజా వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా, యాక్టివా స్కూటీ రాగా అట్టి వెహికల్ ను పోలీస్ తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి పట్టుకున్నారు. అతనిని విచారించగా అజింకే పండరి భారతి ఏ సచిన్ తండ్రి బాలాజీ, వయస్సు 23 సం లు, నాందేడ్ జిల్లా, వీరబోయిన శ్రీకాంత్ అని తెలిపినారు, ఇట్టి గాంజా ను బీదర్ లో ఇరానీ గల్లీలో ఇర్ఫాన్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినామని తెలిపినారు, ఇట్టి గంజాయిను తీసుకొని రమ్మని దత్త దేశముఖ్ 10,000/- మరియు జ్ఞానేశ్వర్ గిరి 3,000/- నగదు తొ పాటు తన యాక్టివా స్కూటీ నెంబర్. TS 07 KA 4745 ఇచ్చినడు. మునిపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం నేరస్థులపై కేసు నమోదు చేయడం జరిగిందని, ముగ్గురు పరారీలో ఉన్నారు, వారిని కూడా త్వరలోనే జైలుకు తీసుకెల్లడం ఈ కేసులో నేరస్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 600 గ్రాముల గాంజాయి, 1 స్కూటీ స్వాధీన పడుచుకొనుటకు చాకచక్యంగా వివరించిన పోలీస్ సిబ్బంది ఎస్ ఐ. రాజేష్ నాయక్. ASI బక్కన్న . సిబ్బంది డి. హనీఫ్, మహేష్ కుమార్, డ్రైవర్ అహ్మద్ పాషాలను కొండాపూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎన్ సుమన్ కుమార్ అభినందించారు.

# ఆషాడ మాస బోనల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని శాస్త్రి నగర్ కాలనిలోని శ్రీ గడి కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల వేడుకల్లో శుక్రవారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్, దారం శంకర్ సెట్ మండల పార్టీ అధ్యక్షులు తహెర్ అలీ మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి, రామ కృష్ణ, ముంతాజ్ సెట్ శాతం దత్తు లక్ష్మి,సాయిలు పటేల్, శంకర్ ముదిరాజు నరేష్ ముదిరాజ్, చాకలి నర్సింలు, అధ్యక్ష నర్సన్న, ర్యాకల్ అంజయ్య, బాబ్జి, చంద్ర శేకర్ నర్సింలు చౌదరి, కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా విధులు నిర్వహించాలి : పోలీస్ కమీషనర్..అనురాధ

✦ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన సిపి ✦ పోలీస్ అధికారులు గ్రామాలను పట్టణాలను సందర్శించాలి ✦ ప్రజల సమస్యలు తెలుసుకోవాలి ✦ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలీ ✦ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి ✦ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి ✦ ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి ✦ ప్రజల మన్ననలు పొందాలీ ✦ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వార్షిక తనిఖీల్లో బాగంగా పోలీస్ కమీషనర్ అనురాధ శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ల ల చుట్టూ పరిసర ప్రాంతాలను , సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు,రైటర్ రూమ్ పరిశీలించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కేసుల్లో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకొని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని ఇన్స్పెక్టర్ వాసుదేవరావు కు సూచించారు.అధికారులు,సిబ్బంది తరచుగా గ్రామాలను,పట్టణాలనుసందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని తెలిపారు.అధికారులు నిజాయితీగా విధులు నిర్వహించాలని అన్నారు.అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.త్వరలో జరిగే స్థానిక ఎన్నికలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు.

ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు.

ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని చెప్పారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి తెలిపారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని అన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్





స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే మహిళల పట్ల సహనుభూతితో వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు,, భార్య భర్తలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించేటప్పుడు జాగ్రత్తలు





పాటించాలని తెలిపారు.కౌన్సిలింగ్ వచ్చే భార్యాభర్తలకు మూడుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.కలిసి కాపురాలు చేసే విధంగా కౌన్సిలింగ్ ఉండాలన్నారు. కాపురాలు నిలబెట్టే విధంగా వారి సాధక బాధకాలు తెలుసుకొని కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్, వాసుదేవరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు చంద్రయ్య, నాగరాణి, నవత, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది ,సీసీ నితిన్ రెడ్డి, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వట్పల్లి మండలం, షాహేద్నగర్, గట్టుపల్లి గ్రామాన్ని సందర్శించిన, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



వట్టిపల్లి , సూర్య మేజర్ న్యూస్ : వట్టపల్లి మండలంలోని షాహెద్ నగర్ ,గట్టుపల్లి ,గ్రామాన్ని శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్, పి ప్రావీణ్య సందర్శించినారు. ఇటీవల పైలెట్ సర్వే నిర్వహించిన పద్ధతిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించినారు.అనంతరం హరితహారం లో భాగంగా చెట్లు నాటినారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, పి ప్రావిణ్య, ఆర్డీవో పాండు, ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎంపీడీవో ,ఆర్ఐ ,జిల్లా ఎడి, మండల ఎంసీ.ప్రభుత్వ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన మండల నేతలు...



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోనీ టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు రామచంద్ర రావు కు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మండల నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు, మెదక్ జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుని కలిసి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు కావలి ఐలేష్, యాదగిరి, రాజిరెడ్డి, దోమడుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎంపీటీసీ పోటీకి సిద్ధం

**– పార్టీ కష్టకాలంలో సేవలందించిన నేత గత ఎన్నికల విజయాల్లో కీలక పాత్ర : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివారెడ్డి**

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివారెడ్డి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థిగా తాను పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో క్రమశిక్షణతో పనిచేశానని, పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు బాధ్యత నెరవేర్చానని తెలిపారు.
శివారెడ్డి మాట్లాడుతూ – "ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో గ్రామంలో మంచి మెజార్టీ తెచ్చాం. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కూడా నిబద్ధతతో పని చేశాను. ఇప్పుడు అధిష్టానం నా సేవలను గుర్తించి ఎంపీటీసీ టికెట్ ఇస్తే, మరింత ఉత్సాహంగా ప్రజాసేవలోకి వస్తాను" అని తెలిపారు.



## ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు పోచమ్మ బస్తీలో నూతనంగా పునర్ నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను అలయ కమిటీ సభ్యులతో కలిసి మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి గురువారం పర్యవేక్షించారు. త్వరలో అమ్మవారి గర్భగుడి కి రాతి సొకోట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ బి. సంధ్య జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, కమిటీ సభ్యులు, స్థానికులు వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండలానికి ఎనిమిది వేల ఎకరాలకు నీరు అందించడం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ధ్యేయం



వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల కేంద్రంలో ఆత్మ కమిటీ అధ్యక్షులు కచూర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి, ఆధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశానుసారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినారు. సమావేశంలో ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులు గురించి మాట్లాడినారు. వట్టిపల్లి మండలం తోపాటు రేగోడు, అందోల్, టేక్మాల్, అల్లాదుర్గ్ మండలాలలో వ్యవసాయ అభివృద్ధికి గాను జీవో నెంబర్ 1 36 ప్రకారము 40000 ఎకరాలకు సాగునీరు అందించడానికి, మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి ఫలించింది అన్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల పథకం , అతి తొందరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు అన్నారు. వట్టిపల్లి మండలం అభివృద్ధి అంటే మొదటగా మార్కెట్ ఏర్పాటు, ప్రభుత్వ దావకాన ఏర్పాట రోడ్డు విస్తరణ కార్యక్రమం, 8 000ఎకరాలకు నీరు అందించి,వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలనె సంకల్పంతో, మంత్రి దామోదర్ రాజనర్సింహ, నిరంతరం కృషి చేయుచున్నారు. పెద్దరెడ్డిపేట దగ్గర నుండి వ్యవసాయానికి నీరు అందించడానికి,ఎత్తిపోతల పథకం, అమలు చేయడం సంతోషించదగ్గ విశేషం అన్నారు .మండల అభివృద్ధికి తోడ్పడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ గారికి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ , విట్టల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలకు టీజీఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సులు

సంగారెడ్డి మేజర్ న్యూస్...రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి ప్రముఖ పుణ్య క్షేత్రాలకు వెళ్ళు భక్తుల సౌకర్యార్థం టిజిఎస్ఆర్ టి సి స్పెషల్ బస్సు లు నడుపుచున్నది...అరుణాచలం, కాళేశ్వరం ,భద్రాచలం తదితర పుణ్యక్షేత్రాల కు వెళ్లే భక్తులకు టి జి ఎస్ ఆర్ టి సి శుభవార్త అందిస్తుంది..బిహెచ్ఇఎల్ డిపో నుండి అరుణాచలం కు జూలై 25, మరియు ఆగస్టు 8 ,ఆగస్టు 14, ఆగస్టు 15 తారీకు నాడు రాజధాని ఏసీ బస్సులు స్పెషల్ గా బీహెచ్ఈఎల్ డిపో నుండి నడపబడుచున్నవి. టిక్కెట్ ధర రానూ పోనూ ఒక్కరికి 5000 రూపాయలు. కావున భక్తులు వారి వారి సీట్లను ముందుగానే రిజర్వ్ చేసుకోగలరని బిహెచ్ఈఎల్ డిపో మేనేజర్ తెలియజేశారు.మరియు జూలై 26వ తారీకు నాడు భద్రాచలమునకు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు నడపబడుతున్నది. టిక్కెట్ ధర రానూ పోనూ ఒక్కరికి 1700రూపాయిలు...



ఇంకా కాళేశ్వరానికి కూడా స్పెషల్ బస్సులు నడుపు తున్నామని తెలియచేశారు... టిక్కెట్ ధర రానూ పోనూ ఒక్కరికి సూపర్ లగ్జరీ బస్సు కి రూ 1200 మరియు ఏసి బస్సుకు రూ 1600 గా నిర్ణయించారు...30 మంది భక్తులు ఉన్నచో మీరు వున్న ప్రాంతం నుండే బస్ నడుపబడును ..కావున భక్తులు ముందుగానే దిగువ ఉన్న నంబర్ కి ఫోన్ చేసి రిజర్వ్ చేసుకోగలరని కోరారు... సంప్రదించ వలసిన నంబరులు భూషణం...9391072283 ,రమేష్..9063401072.

## బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని శాస్త్రి నగర్ లో గడి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల పండగ కార్యక్రమానికి శుక్రవారం హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెట్కార్, మూడ రామకృష్ణ, మాజీ సర్పంచ్ సాయిలు, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ యువత అధ్యక్షుడు మచ్చేందర్, నాయకులు మచ్చేందర్, శ్రీధర్ పటేల్, కాలనీ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పద్మశాలి సంఘం బోనాల ఉత్సవాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఆషాడ మాసం పురస్కరించుకొని శుక్రవారం నాడు సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర అత్యంత వైభవంగా నిర్వహించబడింది. శివాజీనగర్‌లోని పద్మశాలి సంఘ కార్యాలయం నుంచి హస్తబల్ ఎల్లమ్మ తల్లి గుడి వరకు మేళతాళాల మధ్య పోతురాజుల విన్యాసాలు, భక్తుల నృత్యాలతో ఊరేగింపు నడిపారు.
బోనాల ఉత్సవం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. పల్లకీ సేవలు, పాటలు, నృత్యాలతో కార్యక్రమం అలరించింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు భగవందాస్, గందేమాలే రాజు, సాహితీ రాము, పాలడుగు భారతి, శ్రీరామ్ వెంకట్, శేఖర్ మార్కండేయ సహా పలువురు సంఘ పెద్దలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు. సాంప్రదాయాలకు లోటు లేకుండా నిర్వహించిన ఈ బోనాల వేడుకలు ప్రాంతీయ ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత ప్రబలించాయి.

## ఆయిల్ ఫామ్ చెట్లు నాటండి... లాభాలు పొందండి...



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామంలో రైతు వేదికలో రైతులతో ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈవోలు ప్రవీణ్, కళ్యాణ్, ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. ఆయిల్ ఫామ్ చెట్లు నాటుకునే రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చినారు. రైతు నీటి వసతి కలిగి ఉండాలి. సన్నకార రైతు అయి ఉండాలి. ఒక ఎకరానికి 57 చెట్ల చొప్పున నాటుకోవాలి. 57 చెట్ల మొత్తం ఖరీదు రూపాయలు 11001/-ప్రభుత్వ సబ్సిడీ రూపాయలు 9861/- రైతు వాటా రూపాయలు 1140/- డ్రిప్ ఎకరానికి రూపాయలు 28000/- ప్రభుత్వ సబ్సిడీ రూపాయలు 20,000/- రైతు వాట8000/- ఆసక్తి గల రైతులు ఎఇఒ లను గాని, అగ్రికల్చర్ ఆఫీసర్ మౌనిక రెడ్డిని గాని సంప్రదించగలరు, ఆధార్, పట్టపాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, జిరక్స్ కాపీలు, ఒక ఫోటో ఇవ్వాలని తెలియజేసినారు. అదేవిధంగా, నానో యూరియా ఎలా పిచికారి చేయాలోతెలిపినారు. అధిక మందులు వాడి, పంటలను, భూమిని పాడు చేయరాదన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డితో పాటు, ఎఇవోలు,యంఎఒ పరమేళా, మాజీ సర్పంచ్ రమేష్ జోషి, ఈశ్వరయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## జోరుగా పిఆర్ టియు సభ్యత్వ నమోదు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ లో అందరూ ఉపాధ్యాయులు చేరాలనే ఉదేశ్యంతో చేపట్టిన సభ్యత్వ నమోదులో భాగంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తులసిరామ్ రాథోడ్ ఆధ్వర్యంలో, పిఆర్ టియు రాయికోడ్ మండల అధ్యక్షుడు యాదవులు నేతృత్వంలో గురువారం రాయికోడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజిబివి, ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఇన్సూరెన్స్ తో కూడిన పిఆర్ టియు సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో పిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి.విఠల్,రాయికోడ్ మండల అసోసియేట్ అధ్యక్షుడు విజయ్,పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ దయతో వర్షాలు సమృద్ధిగా కురవాలి

**-రంగనాయక సాగర్ లో నీళ్లు ఉంటే సాగునీరుకు దోకా ఉండదు -సాగునీటిని విడుదల చేయక రైతులను ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం -దుర్గమ్మ బోనాల ఊరేగింపులో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**





సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామ ప్రజలంతా పిల్లాపాపలతో క్షేమంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కాంక్షించారు. మండల పరిధిలోని పుల్లూరు గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దుర్గమ్మ , పోచమ్మ బోనాల వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు, గ్రామస్తులు హరీష్ రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ఈపాటికి చెరువులన్నీ కాళేశ్వరం నీటితో నింపి సాగునీరు అందించారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కాళేశ్వరం నీటిని విడుదల చేయకుండా రైతులను గోసపెడుతుందని మండిపడ్డారు. కెసిఆర్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతుల ఇబ్బందులను గుర్తించి వెంటనే రంగనాయక సాగర్ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, మున్నూరు కాపు సంఘ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును మా ప్రాంతం నుండి తరలించండి

**- కొల్లూరు తాండ డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజల ఆవేదన**

**- డంపింగ్ యార్డ్ మాకొద్దు అంటూ ధర్నా, నిరసన**

రామచంద్రాపురం మేజర్ న్యూస్: కొల్లూరు తాండలో ఉన్న డంపింగ్ యార్డును మా ప్రాంతం నుండి తరలించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు తాండ, కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ వాసులు, ఇరికుంట తాండ వాసులు కొల్లూరు తాండ నుండి డంపు యార్డును తరలించాలని ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల ప్రజలతో కలిసి ఇరికుంట తండా మాజీ సర్పంచ్ సంతోషి శంకర్ నాయక్ మాట్లాడుతూ... కొల్లూరు తండా సర్వే నెంబర్ 297 లో ఆరు ఎకరాలలో చెత్తాచెదారంకు సంబంధించిన డంపింగ్ యార్డును అధికారులు కొనసాగిస్తున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల విపరీతమైన దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భరించలేని దుర్వాసనతో చుట్టుపక్కల ప్రజలకు, మహిళలకు, చిన్నారులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. దీనితో డబ్బులు లేక ఆసుపత్రికి వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా డంపు యార్డు ప్రాంతంలో చెత్తాచెదారాలు తిని ఆవులు, మేకలు, గేదెలు చనిపోతున్నాయని చెప్పారు. పేద ప్రజలమైన మేము పశువులు చనిపోతే ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని తెలిపారు. డంపు యార్డును ఈ ప్రాంతం నుండి తరలించాలని గతంలో కూడా తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. డంపింగ్ యార్డ్ గురించి అప్పట్లో అధికారులు పనులు చేసినప్పుడు, స్థానిక ప్రజలందరూ కలిసి వ్యతిరేకించడం జరిగిందని అన్నారు.



అప్పుడు అధికారులు కొన్ని రోజులు మాత్రమే కొల్లూరు తాండాలో డంపింగ్ యార్డ్ కొనసాగుతుందని, తర్వాత ఇక్కడ నుంచి తరలిస్తామని అధికారులు తమకు చెప్పారని అన్నారు. అయినా కూడా ఇప్పటివరకు సంబంధిత అధికారులు డంపింగ్ యార్డును తరలించలేదని తెలిపారు. డంపింగ్ యార్డ్ తరలింపునకు స్థానికులందరం కలిసి హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అన్నారు. కొల్లూరు తాండలో ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు తరలించడం లేదని విచారం వ్యక్తం చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా కొల్లూరు తాండ పరిసర ప్రాంతాల ప్రజల మనోబాధను అర్థం చేసుకొని, మా అందరి ఆరోగ్యాలు బాగుండాలని, వీలైనంత తొందరలో డంపు యార్డును ఇక్కడి నుంచి తరలించాలని, మాకు వెంటనే న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, హనుమంతు నాయక్, విజయ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, దేవేందర్ నాయక్, గోపాల్ నాయక్, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి నూతన తహసీల్దార్ ను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మంగల్పర్తి సందీప్ కుమార్

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ జి కృష్ణ ను మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మంగల్పర్తి సందీప్ కుమార్ శుక్రవారం నాడు శాలువా కప్పిసన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల్, నజీర్, అక్షయ్, రవి, నాగరాజు తదితరులు ఉన్నారు.



# బి ఆర్ ఎస్ నాయకుల సన్నాహక సమావేశం

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ వంగపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకుల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో గాగిలాపూర్ వంగపల్లి గ్రామాలలో పార్టీ నాయకుల సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని సూచించారు. పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో బిఆర్ఎస్ మాజీ మద్దూరు మండల అధ్యక్షులు మలిపెద్ది మల్లేశం, పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షులు యూత్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక కార్యక్రమాల పై గడ్డపోతారం కమిషనర్ వెంకటరామయ్య ఆరా

**మంత్రి కుంట లో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో మొక్కలు నాటిన కమిషనర్**













జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు యధాతధంగా కొనసాగుతున్నాయి.స్వచ్ఛత పనులు జరుగుతున్న తీరును కమిషనర్ వెంకటరామయ్య అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. అనంతరం మంత్రి కుంటలో మండల ప్రైమరీ పాఠశాలలో మొక్కలను నాటారు.కుంట సమీపంలో పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న స్వచ్ఛత పనులను, పోచమ్మ దేవాలయం పర్యవేక్షించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు పక్కన చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు గడ్డి మొక్కలను జెసిబి తో ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీలు, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రణాళిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు రామకృష్ణ గౌడ్, వినోద్, శానిటరీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# గడికోట బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఈనెల 20న పెద్దశంకరంపేటలోని చారిత్రాత్మకమైన రాణిశంకరమ్మ గడికోటలో శ్రీ మహంకాళి దుర్గామాత అమ్మవారికి నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని శుక్రవారం గడికోట ఉత్సవ కమిటి బాద్యులు తెలిపారు. ఉత్సవాల కోసం గడికోటను ముస్తాబు చేయడంతో స్ల పాటు ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించడంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్నారు. ఈనెల 20న ఉదయం శ్రీసరస్వతీ శిశుమందిర్ నుండి అమ్మవారి చిత్రపటం, తొట్లేల అమ్మవారి పూజా సామాగ్రిని బాజాభజంత్రీలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ సరస్వతీ శిశుమందిర్ దేవిడి) నుం డి బాజాభజంత్రీలతో ప్రత్యేక బోనాలతో, శివసత్తుల నృత్యాలతో పట్టణ పురవీధుల గుండా గడికోటకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించడం జరుగుతుందన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు కౌడిపల్లి లో ఘన స్వాగతం

## - వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు

కౌడిపల్లి మేజర్ న్యూస్: శుక్రవారం నాడు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు రావడం జరిగింది.

రాష్ట్ర అధ్యక్షునీ తోపాటు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా మండల బిజెపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, మండల అధ్యక్షుడు కాజీపేట రాకేష్ ఆద్వర్యంలో శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలనీ పిలుపునిచ్చారు.

తదనంతరం ఏడుపాయల వన దుర్గామాత ఆలయంలో దర్శించుకుని అనంతరం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్ లో కార్యకర్తలతో సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ మరియు మండల



అధ్యక్షుడు ఖాజిపేట రాకేష్, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల ప్రధాన కార్యదర్శిలు లక్ష్మణ్, కుమార్, నీరూడి సాయి, కృష్ణ పటేల్, వనమాల రాజు, నర్సింలు, కిష్టయ్య, ప్రవీణ్, షాగ రాజు, హరీష్ గౌడ్, మహిపాల్, నాగభూషణం, శ్రీనివాస్, రవి, రాజు, కొండల్, జిల్లా నాయకులు,జిల్లా పదాధికారులు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు శక్తి కేంద్రం ఇంచార్జులు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అసత్య ప్రచారాన్ని ఖండించిన పట్టణ పద్మశాలి సేవాసంఘం సభ్యులు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం, చేనేతసహకార సంఘభవనము నందు పట్టణ పద్మశాలి సేవాసమాజము అధ్యక్షులు మేకల జనార్ధన్ అధ్యక్షతను వహించగా ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం ఆధ్వర్యంలో పత్రికా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే తేది :16-07-2025 బుధవారము నాడు మునిపల్లి విశ్వనాథం పోలీస్ స్టేషన్లో ఇచ్చినటువంటి దరఖాస్తుకు



గాను పత్రికా ముఖంగా ఇస్తున్నటువంటి వివరణ ఇది. ఇక్కడ అతను చెప్పిన నాలుగు గల్లీల పూర్వ పెద్దమనుషులు, పట్టణ పద్మశాలి యువజన సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ :131/1982 సదాశివపేట డాక్యుమెంట్ ద్వారా స్థలమును కొని, ఇట్టి స్థలమును పద్మశాలి కమ్యూనిటీ భవనము కట్టుటకొరకు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకొని మన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పద్మశాలి కమ్యూనిటీ భవనము నిర్మించుట కొరకు చొరవ తీసుకొని ఇట్టి స్థలము నందు కూర్చోవడానికి ఒక హాలును నిర్మించినారు. ఈ భవన నిర్మాణం ఇంకా పూర్తికావల్సి ఉంది. దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం నుండి నిధులసేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకు ఇతర గల్లీల కులపెద్దలు కూడా ఏకీభవించారు. ఒక్క మునిపల్లి విశ్వనాథం లోపలికోటకు చెందిన కొంతమంది వారి అనుచరులు తప్ప మిగిలిన మూడు దైవాల కులపెద్దలు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ కి సపోర్టుగా ఉండి ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించుకోవాలని కృషి చేస్తున్నారు. ఇట్టి మంచి కార్యక్రమానికి రాజకీయ స్వలాభపేక్షతో, ఈర్ష్యాభావంతో దీనిని రాజకీయ కుట్ర చేయాలని వారు ప్రయతిన్నిస్తున్నారు. మునిపల్లి విశ్వనాథం ఇప్పటికైనా మీరు చేసే తప్పుడు ప్రచారాన్ని మానుకొని మాతో ఏకీభవించి భవన నిర్మాణం పూర్తి అయ్యేలా నాలుగు కుల దైవాల పెద్ద మనుషులు సూచించిన విధంగా పట్టణ పద్మశాలి సేవాసంఘం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ భవనం అన్ని గల్లీల పద్మశాలీయులకు సంబంధించినది. ఇట్టి భవనము పూర్తి అయ్యాక అన్ని గల్లీల పద్మశాలీయులు ఉపయోగించుకోవచ్చని తెలియజేయుచున్నాము. ఈ స్థలము గొల్లకేరిలో ఉండడం వలన భవన నిర్మాణ పనులను మరియు దాని సంరక్షణ కొరకు గొల్లకేరి పద్మశాలీయులు ముందుడుటకు గాను అన్ని గల్లీల కులపెద్దలు తీర్మానించారు. చింతా గోపాల్, మధునాల నర్సింలు, చింతా ఆనంద్ లు మునిపల్లి విశ్వనాథంపై దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇది అసత్య ప్రచారము, అవాస్తవమని, అతను పద్మశాలీలను తప్పుతోవపట్టిస్తూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ ని బదలాం చేయుటకు ప్రయత్నిస్తున్నాడని మిగిలిన మూడు కుల దైవముల కుల పెద్దలు పత్రికాముఖంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణపద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వానాథం, ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం, ఉపాధక్షులు మధునాల నర్సింలు, చిల్వేరి వెంకటేశం, వెంకటాపురం నగేష్, గుజ్జరి ఆంజనేయులు, కొంగరి ప్రభు, చిల్వేరి రవి, అడ్డగట్ల మనోహర్, శంకర్, గాజుల శ్రీనివాస్, సోమ శంకర్ మరియు పద్మశాలి మూడు గల్లీల కులసంఘం పెద్దలు పాల్గొన్నారు.

# రెండు లక్షల డిమాండ్ చేసిన డిప్యూటీ తాసిల్దార్

## - అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు



గజ్వేల్ ములుగు మెజర్ న్యూస్ : వివాదాల్లో ఉన్న భూమిని రైతు పేరిట పట్టా చేసి ఇవ్వాలని కోర్ట్ ఆర్డర్ ఇచ్చిన అత్యాశకు పోయి కటకటాల పాలయ్యింది ములుగు డిప్యూటీ తహసీల్దార్ భవాని.

ములుగు మండలం సింగన్న గుడలో ఓ రైతుకు చెందిన 16 గుంటల భూమిని ప్రాసెస్ చేసి ఆర్డీవోకు పంపేందుకు గాను డిప్యూటీ తహసీల్దార్ భవాని రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేసిందని ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. రైతు పిర్యాదు మేరకు తహసీల్దార్ కార్యాలయంలో భవానిని విచారణ జరిపినట్లు ఆయన అన్నారు. సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన ములుగు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో అధికారులు సోదాలు నిర్వహించారు. మండల పరిధిలోని సింగన్న గూడలో వివాదాల్లో ఉన్న 16 గుంటల భూమిని కోర్ట్ ఆర్డర్ తో రైతు పేరిట పట్టాదారు పొజిషన్ కోసం ఉత్తర్వులు ఇచ్చిందని డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. అయితే ఆ రైతుకు చెందిన ఆ 16గుంటల భూమిని ప్రాసెస్ చేసి పాస్ బుక్ ఇవ్వడానికి ఆర్డీవో కు పంపాల్సి ఉండగా ములుగు డిప్యూటీ తహసీల్దార్ భవాని రైతు వద్దనుండి రెండు లక్షల రూపాయలను డిమాండ్ చేసిందని ఆయన అన్నారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించి పిర్యాదు చేసినట్లు ఆయన అన్నారు.రైతు పిర్యాదు మేరకు కార్యాలయంలో సోదాలు నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ పై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు..

# దళిత ఉపాధ్యాయుడిపై దాడి

కొండాపూర్ మెజర్ న్యూస్ : విద్యా సాంస్కృతికాన్ని రక్షించాల్సిన స్థలమైన పాఠశాలలో నెరపిన అరాచక చర్యలు స్థానిక ప్రజలను, తల్లిదండ్రులను తీవ్ర కలవరానికి గురిచేశాయి. కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో ఉన్న ప్రైవేట్ రావు స్కూల్ లోకి శుక్రవారం మధ్యాహ్నం 11:30 గంటల సమయంలో “ఏబీవీపీ కార్యకర్తలు”గా చెప్పుకుంటూ కొందరు యువకులు అక్రమంగా స్కూల్ ప్రాంగణంలోకి చొచ్చుకొచ్చారు. వారు స్కూల్ ఫర్నిచర్, బస్సుల అద్దాలు, కంప్యూటర్లను ధ్వంసం చేసి, భయభ్రాంతులకు గురిచేస్తూ పిల్లలు, ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేశారు. ఈ ఘటనలో స్కూల్ లో పని చేస్తున్న శారీరక విద్యా ఉపాధ్యాయుడు విజయ్ (దళిత) అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతనిపై దాడి చేసి, తీవ్ర మానసిక మరియు శారీరక దెబ్బలు మిగిల్చారు.రాజకీయ హింస విద్యా వేదికలకూ చేరుతుందా? ఈ ఘటనపై ఇప్పటికే తల్లిదండ్రుల్లో భయం నెలకొంది. విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. “ఇది నేడు ఒక స్కూల్, రేపు మరెక్కడైనా ఇలా జరిగితే? రాజకీయ సంఘాలు తమ ప్రచారానికి స్కూల్లను వేదిక చేసుకోవడం ఏమిటి?” అని విద్యా సంరక్షణ సమితి ప్రశ్నిస్తోంది.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## : కేజీబీవీ, మోడల్ స్కూల్ను సందర్శించిన ఎమ్మెల్యే



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో స్త్రీ శక్తి భవనంలో పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. అనంతరం పేటలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, పాఠశాల, కళాశాలలను ఆయన సందర్శించి, కేజీబీవీ పాఠశాలలో అధనపు తరగతి గదులు, టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసి, రాష్ట్ర ఖజాన ఖాళీ చేసిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే, తొమ్మిది వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు మంచి స్థానం ఉంటుందని, కార్యకర్తలను గెలిపించుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ లలో నెలకొన్న సమస్యలను %ఇ% పరిష్కరించాలని ప్రిన్సిపల్, సిబ్బంది ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో వెంకటేశం, కేజీబీవీ, మోడల్ పాఠశాలల ప్రిన్సిపల్ విజయ శ్రీలత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధునాయకులు నారాగాడ్, ఆర్ఎన్. సంతోష్ కుమార్, సుభాష్ గౌడ్, రాజు, రాజేందర్ గౌడ్, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వ్యక్తిపై కేసు నమోదు

## తాసిల్దార్ ఆదేశాలతో అధికారుల చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని అన్యాక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి కాపాడి కారకులైన వారిపై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయించారు. వివరాల్లోకి వెళితే... బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే సంఖ్య 242 లో %ూాఎ% 0.06 గుంటలు , 243 సర్వే సంఖ్య లో %ూాఎ% 0.29 గుంటలు సర్వీస్ రోడ్డు ఆనుకొని ఉన్న భూమిని పట్టణానికి చెందిన జితేందర్ ఎలాంటి అనుమతులు లేకుండా విలువైన భూములను ఆక్రమణలు జరిపి నివాస స్థలాలను చేపడుతున్నారన్న ఫిర్యాదులపై జిన్నారం తహసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ చర్యలకు దిగారు. ఆక్రమణకు గురైన భూమిని గుర్తించి విక్రయాలు జరుగుతున్నాయని పోలీసులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. పేద అమాయక ప్రజలకు నష్టాన్ని కలిగించే విధంగా క్రయవిక్రయాలు జరపడం చట్టరీత్యా నేరమని సదరు వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారు. ఎవరైనా ప్రభుత్వ భూముల జోలికి వస్తే లేదా కబ్జా చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని అవసరమైతే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణారెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.